# ఉప రాష్ట్రపతి తునిసియా పర్యటన (జూన్ 02-03, 2016)

మే 26, 2016

తునిసియా ప్రధాన మంత్రి,  హిస్ ఎక్సెలెంసి మిస్టర్ హబీబ్ ఎస్సీడ్, ఆహ్వానం మేరకు, గౌరవనీయులైన ఉప రాష్ట్రపతి శ్రీ ఏం. హమీద్ అన్సారీ, తన సతీమణి తో పాటు, జూన్ 02 నుండి జూన్ 03, 2016, వరకు తునిసియా పర్యటించనున్నారు.  ఆయన తో పాటు కెమికల్స్ మరియు ఫర్టిలైజర్స్ రాజ్య మంత్రి, శ్రీ హంస్రాజ్ గంగారామ్ అహిర్, నలుగురు పార్లమెంట్ సభ్యులు, ఉన్నతాధికారులు మరియు పాత్రికేయులు వెళ్తున్నారు.

తునిసియా తో భారత మంచి సుహృద్భావ ద్వైపాక్షిక బంధాలు కలిగి వున్నది.  ఫోస్ఫాట్ రంగములో భారత పెట్టుబడులతో రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారం తీవ్రతరం అవుతున్నది.  ఈ పర్యటనలో, అనేక అభివృద్ధి రంగాల్లో సహకారానికి మార్గాలు చర్చించనున్నారు.

ఈ పర్యటనలో, ఉప రాష్ట్రపతి తునిసియా అధ్యక్షుడు హిస్ ఎక్సెలెంసి మిస్టర్. బేజీ కైడ్ ఎస్సెబ్సి తో మరియు ప్రధాన మంత్రి హిస్ ఎక్సెలెంసి మిస్టర్ హబీబ్ ఎస్సీడ్ తో రెండు దేశాలకు సాధారణమైన అనేక అంశాలపై చర్చలు జరపనున్నారు.

పీపుల్ ఆఫ్ తునిసియా ప్రతినిధుల సభాధ్యక్షుడు ఉప రాష్ట్రపతిని స్వాగతించనున్నారు మరియు అక్కడ ఉప రాష్ట్రపతి అనేక పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులను మరియు తునిసియా-ఇండియా పార్లమెంటరీ గ్రూప్ సభ్యులను కలుస్తారు.  తునిసియన్ ఇన్స్టిట్యూట్ ఫర్ స్ట్రాటెజిక్ స్టడీస్ లో ఉప రాష్ట్రపతి తునిసియన్ డిప్లొమాటిక్ కోర్స్, ప్రధాన మేధావులు మరియు విద్యావేత్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

న్యూ ఢిల్లీ
మే 26, 2016